
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 31.0
కనిష్ఠం 23.6

ANDHRAJYOTHY

నల్లగొండ

5

బుధవారం 30 అక్టోబరు 2024



జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరిచ్చే బ్రాహ్మణవెల్లెంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం పనులు కొలిక్కివస్తున్నాయి. ఎత్తిపోతల, అప్రోచ్‌ఛానల్ పనులు పూర్తవడంతో పాటు, బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌ను నీటితో నింపే కార్యక్రమం ప్రస్తుతం సాగుతోంది. మరోవైపున నిర్దేశిత ఆయకట్టులో సగంమేర 49వేల ఎకరాలకు ఈ సీజన్‌లోనే నీరివ్వాలనే సంకల్పంతో కాల్వల నిర్మాణానికి భూసేకరణ వేగంగా సాగుతోంది. అందుకోసం ప్రత్యేకంగా రూ.100కోట్ల నిధులు కేటాయించారు. పెండింగ్‌లో ఉన్న కాల్వల తవ్వకాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించాలనే లక్ష్యంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

# బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల కొలిక్కి

పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం (ఫైల్)





లక్ష ఎకరాలకు నిర్దేశించిన బ్రాహ్మణవెల్లెంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కింద మొదటి దశలో 48,972 ఎకరాలకు ఈ ఏడాది నీరిచ్చేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఎడమ ప్రధాన కాల్వ కింద డిస్ట్రిబ్యూటరీ-1, కుడిప్రధాన కాల్వ కింద డిస్ట్రిబ్యూటరీ-2 కాల్వల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు పనులు నిర్వహిస్తున్నారు. 18.575కిలోమీటర్ల ఎడమ ప్రధాన కాల్వలో పెండింగ్ పనులకు, దీనికింద ఉన్న డిస్ట్రిబ్యూటరీ-1లో 18కిలోమీటర్ల కాల్వ పనుల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 12కిలోమీటర్ల తవ్వకానికి, కుడిప్రధాన కాల్వ 25కిలోమీటర్లలో పెండింగ్ పనులకు అవసరమైన భూసేకరణ, దీనికింద నిర్మాణంలో ఉన్న డిస్ట్రిబ్యూటరీ-2 కింద 22కిలోమీటర్ల కాల్వ నిమిత్తం అవసరమైన భూసేకరణకు, కాల్వల నిర్మాణ పనులకు సుమారు రూ.100కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో ఇప్పటికే రూ.37కోట్ల నిధులతో భూసేకరణకు అవార్డు ప్రకటించగా, మిగిలిన పనులు కొనసాగుతున్నాయి. మొత్తం 3,838 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, ఇప్పటికే 1,657 ఎకరాలను సేకరించగా, మిగిలిన భూ సేకరణకు నోటిఫికేషన్లు ఇచ్చి రైతులతో అంగీకారం కుదిరింది. మొదటి దశలో కుడి ప్రధాన కాల్వ కింద, రెండో డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 18వేల ఎకరాలకు, ఎడమ ప్రధాన కాల్వ కింద డిస్ట్రిబ్యూటరీ-2 పరిధిలో 31,390 ఎకరాలు, మొత్తం 49వేల ఎకరాల పైచిలుకు సాగుభూములకు నీరందించే పనులు సాగుతున్నాయి. మొదటి విడతలో నార్కట్‌పల్లి, కట్టంగూరు, చిట్యాల, నల్లగొండ, మునుగోడు మండలాల్లో ఆయకట్టు భూములు ఉన్నాయి.

### కొనసాగుతున్న నీటిపంపింగ్

వచ్చే నెల రెండు, లేదా మూడోవారంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు వచ్చేలోపే బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌ను నీటితో నింపాలని నిర్ణయించి పంపింగ్ నిర్వహిస్తున్నారు. 0.302టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో రెండోవంతు వరకు నీరు నింపాలని నిర్ణయించారు. ఇప్పటికే వారం రోజులుగా పంపింగ్ నిర్వహిస్తున్నారు. ఉదయసముద్రం నుంచి నీటిని లిఫ్టు చేసి బ్రాహ్మణవెల్లెంలకు తరలిస్తున్నారు. 0.250 టీఎంసీ సామర్థ్యం వరకు నీటిని నింపేలా ఇరిగేషన్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. కొత్త రిజర్వాయర్ కావడంతో ప్రతీ దశలో సీపేజ్, ఇతర లీకేజీలు లేకుండా జాగ్రత్త

- మిగతా 8వ పేజీలో...

## ఆయిల్‌పామ్‌తో.. లాభాల పంట

● జిల్లా ఉద్యానశాఖాధికారి సాయిబాబా




ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖాధికారి సాయిబాబా చెబుతున్నారు. ఆయిల్ పామ్ సాగుకు జిల్లా అనుకూలమైన ప్రాంతమని, దీన్ని సాగుచేస్తే రైతులు 40 ఏళ్ల వరకు నిశ్చింతగా ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు..

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

**ఆంధ్రజ్యోతి:** ఆయిల్‌పామ్ సాగు చేస్తే రైతులకు ప్రభుత్వం నుంచి లభించే మద్దతు ఏంటి?

**సాయిబాబా:** ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, ఎరువులను ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుంది. ప్లాంట్ మెటీరియల్ కింద రూ.193 విలువజేసే ఒక్కో మొక్కను ప్రభుత్వం రైతుకు రూ.173 చొప్పున సబ్సిడీతో అందజేస్తోంది. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, 80శాతం సబ్సిడీ ఇస్తుంది. అయితే జీఎస్టీ మాత్రం రైతులే చెల్లించాలి.

**ఆం:** తోటల పెంపకానికి ఎలాంటి ప్రోత్సాహకాలందిస్తారు..?

**సాయిబాబా:** ఆయిల్‌పామ్ తోటల సాగుచేపట్టాక నాలుగేళ్ల పాటు ఏటా ఎరువులకు ఎకరాకు రూ.2,100, అంతర్ పంటల సాగుకు మరో రూ.2,100 చొప్పున సబ్సిడీగా ప్రభుత్వం అందజేస్తోంది.

**ఆం:** ఒక్కో రైతుకు ఎన్ని ఎకరాల వరకు సబ్సిడీ వస్తుంది?

**సాయిబాబా:** భూపరిమితి చట్టం అనుమతించిన ప్రకారం ఒక్కో రైతుకు 52 ఎకరాల వరకు సబ్సిడీ, ప్రోత్సాహకాలు అందిస్తాం. చిన్న, సన్నకారు రైతులకే కాకుండా పెద్ద రైతులకు కూడా ఆయిల్‌పామ్ తోటలు సాగుచేస్తే సబ్సిడీ అందుతుంది.

**ఆం:** ఆయిల్‌పామ్ సాగుకు ఎంత నీరు అవసరం?

**సాయిబాబా:** తక్కువ నీటితోనే ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చు. ఒక ఎకరం వరికి ఇచ్చే నీటితో ఐదెకరాల్లో ఆయిల్‌పామ్ తోట సాగు చేయవచ్చు.

**ఆం:** మొక్కలు నీటి ఎద్దడిని తట్టుకుంటాయా?

**సాయిబాబా:** తక్కువ నీరు ఉన్నా ఎద్దడిని తట్టుకునేలా రైతులకు మేం సూచనలు అందిస్తున్నాం. నేరుగా బోరుబావి నుంచి కాకుండా పామ్‌పాండ్‌లను నిర్మించుకొని వాటిద్వారా నీటిని అందించాలి. అదేవిధంగా మొక్కల చుట్టూ మల్చింగ్ చేసుకుంటే ఎంత ఎద్దడినైనా మొక్క తట్టుకోగలుగుతుంది.

**ఆం:** పూర్తిగా నీరందని పరిస్థితి ఎదురైతే ఎలా?

**సాయిబాబా:** మొదటి మూడేళ్ల వరకు నీటిఎద్దడి రాకుండా చూసుకోవాలి. ఆ తర్వాత ఏదైనా సంవత్సరం అనివార్య పరిస్థితితో నీటి ఎద్దడి

- మిగతా 8వ పేజీలో...

## ఇన్‌సైడ్

### పత్తి రైతుకు వాట్సప్ సేవలు

- సహాయకారిగా 'కాట్ అలై'
- కాటన్ ప్రొక్యూర్‌మెంటు సిస్టం వాట్సప్ హెల్ప్‌లైన్ ఏర్పాటు
- 8897281111 నెంబర్‌కు వాట్సప్ మెసేజ్ పంపితే సేవలు అందుబాటులోకి



మోత్కూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి రైతుల సౌకర్యార్థం 'కాట్ అలై' పేరుతో వాట్సప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. కాటన్ ప్రొక్యూర్‌మెంటు సిస్టం వాట్సప్ హెల్ప్‌లైన్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి? ప్రభుత్వ మద్దతు ధర ఎంత? తేమ శాతం ఎంత ఉండాలి? విక్రయాల తక్‌పట్టి వివరాలు, బిల్లుల చెల్లింపు స్థితి, సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఎంత సమయం వేచి ఉండాలి? తదితర వివరాలను రైతులు సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు. 7



### కార్తీక వ్రతాలకు సర్వం సిద్ధం

- రేపు ఆలయ కైంకర్యాల వేళల్లో మార్పులు
- కార్తీక పౌర్ణమి రోజున ఎనిమిది విడతల్లో వ్రతాలు
- గుట్ట ఈవో భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలో సత్యదేవుడి వ్రతాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యాదగిరిగుట్ట దేవస్థాన ఈవో భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం యాదాద్రి జిల్లా కొండపై ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 2న ప్రారంభమయ్యే వ్రతాలు డిసెంబరు 1వ తేదీ వరకు ఆరు విడతలు, కార్తీక పౌర్ణమి (నవంబరు 15) ఉదయం 5.30 నుంచి సాయంత్రం 7గంటల వరకు ఎనిమిది విడతల్లో వ్రతాలు ఉంటాయన్నారు. 7

### మూసీని థేమ్స్ నదిలా అభివృద్ధి చేద్దాం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య 7

## క్రైం కార్నర్

- ట్రాలీ ఆటో బోల్తా - ముగ్గురికి గాయాలు 7
- చికిత్సపొందుతూ వ్యక్తి మృతి 7
- చెల్లని చెక్కు.. 6నెలల జైలు 7
- 35కిలోల గంజాయి పట్టివేత

# జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలి

● అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రాధాన్యం ప్రకారం పూర్తి చేయాలి ● దీపావళి నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ● రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నూతన కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు తీసుకున్న ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వాటి ప్రాధాన్యాల ప్రకారం పూర్తి చేయాలన్నారు. ధాన్యం సేకరణ తదితర అంశాలపై మాట్లాడి, ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయడమేగాక జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని కోరారు.

### విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వేసవిలో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు పట్టణంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఓవర్‌లోడ్ సమస్య లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, సంచార ట్రాన్స్‌ఫార్మర్లను సైతం సిద్ధంగా ఉంచాలన్నారు. అందుకు అవసరమైన సామగ్రి, బడ్జెట్‌పై అంచనాలు రూపొందించి సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. సమావేశంలో ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ నవీద్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### దీపావళి నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(ఆంధ్రజ్యోతి, కనగల్): దీపావళి నుంచి మొదటి దశ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించి పేదల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని పగిడిమర్రి గ్రామ వాగులో రూ.37.5కోట్ల నిర్మించే బ్రిడ్జికి మంగళవారం శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆణ మాట్లాడుతూ ప్రతీ పల్లెకు పక్కారోడ్లు నిర్మించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం సుమారు రూ.10వేల కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 12వేల కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయనుందన్నారు. రుణమాఫీ పొందని మిగిలిన రైతులకు త్వరలో అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం భారీ ప్రణాళికతో మూసీ ప్రక్షాళన చేస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు.



కనగల్ మండలంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

ప్రక్షాళనను అడ్డుకుంటే బీఆర్‌ఎస్ నాయకులను ప్రజలు క్షమించరని అన్నారు. పగిడిమర్రి వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీవో అశోక్‌రెడ్డి, అర్‌అండ్‌బీ ఎస్‌ఈ సత్యనారాయణరెడ్డి, జేఈ దినేష్‌రెడ్డి, నల్లగొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ మాజీ సభ్యులు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, నాయకులు జి.భిక్షంయాదవ్, కె.అంజిరెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి




● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వానాకాలం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, తూకం, తేమ కొలిచే యంత్రాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయడమేగాక, ధాన్యాన్ని వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. చెక్ పోస్టుల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆమె మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా పక్కగా చేయాలన్నారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలన్నారు. శిక్షణలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సీపీవో వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణశాఖ పీడీ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు పలువురి శుభాకాంక్షలు

(ఆంధ్రజ్యోతి, రామగిరి): కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఇలా త్రిపాఠిని పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, స్వచ్ఛంద సేవా సంఘాల ప్రతినిధులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జగిని టెక్స్‌టైల్స్ నిర్వాహకుడు జగిని వెంకన్నతోపాటు, బొమ్మరబోయిన కేశవులు, మహేశ్, సందీప్, అకిల్, వెంకటేశ్, రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు తీసుకున్న ఆర్డీవోలు

● దేవరకొండకు రమణారెడ్డి, చండూరుకు శ్రీదేవి





బాధ్యతలు స్వీకరిస్తున్న రమణారెడ్డి, శ్రీదేవి

దేవరకొండ, చండూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ, చండూరు ఆర్డీవోలుగా ఎస్.రమణారెడ్డి, వి.శ్రీదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. దేవరకొండ ఆర్డీవోగా పనిచేసిన శ్రీరాములు గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ కాగా, హైదరాబాద్‌లో ఆర్డీవోగా పనిచేసిన రమణారెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు తీసుకున్న ఆయన్ను తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఆర్డీవో కార్యాలయ అధికారులు అయూబ్‌ఖాన్, ముబిన్, సిరాజ్‌ఖాన్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న వి.శ్రీదేవి చండూరు ఆర్డీగా బదిలీ కాగా, ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన సుబ్రహ్మణ్యం వనపర్తి ఆర్డీగా బదిలీపై వెళ్లారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మెప్మా మిషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్

రామగిరి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్ కోరారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న హోమ్ ఫుడ్స్, ఎంబ్రాయిడరీ, పచ్చళ్ల తయారీ వంటి యూనిట్లను మంగళవారం మునిసిపల్ కమిషనర్ సయ్యద్ మూసాబ్ అహ్మద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం రుణాలు అందిస్తుందన్నారు. ఈ రుణాల ద్వారా వ్యాపార కేంద్రం ఏర్పాటు చేసుకొని, తోటి మహిళలకు కూడా ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఇదే క్రమంలో యూనిట్‌లో తయారు చేస్తున్న పచ్చల తయారీ విధానాన్ని, లాభాలు వంటి విషయాల్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మిషన్ జిల్లా కోఆర్డినేటర్ శివాజీ నాయక్, టీఎంసీ శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు అనిల్, జ్యోతి, రాజు, నరసింహ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



పచ్చళ్ల తయారీని పరిశీలిస్తున్న ప్రసన్నకుమార్

# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం

నల్లగొండ రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఎరియర్స్, ఇతర సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం అన్నారు. మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ బకాయిలు ఇవ్వాలని వివిధ రూపాల్లో ఆందోళన చేసినా, మునిసిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత రెండేళ్లుగా మునిసిపల్ కార్మికులకు దుస్తులు, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న కమిషనర్‌కు సమ్మె నోటీసులు ఇస్తామన్నారు. వచ్చే నెల నాలుగో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు ఐదు రోజులపాటు మునిసిపాలిటీల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సలీం

# నృసింహుడిని దర్శించుకుందామిలా..

యాదగిరిగుట్ట క్షేత్రాన్ని రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు సందర్శిస్తుంటారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సుమారు 56 కిలోమీటర్ల దూరంలో క్షేత్రం ఉంటుంది.

### ● బస్సు సర్వీసులు

హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, సిద్ధిపేట, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి నేరుగా ఆర్టీసీ బస్సుల్లో చేరుకోవచ్చు.

### ● నాలుగు దిక్కుల నుంచి

యాదాద్రి క్షేత్రానికి తూర్పున వరంగల్, పడమర వైపు హైదరాబాద్, దక్షిణం వైపు సూర్యాపేట, ఉత్తరం వైపు సిద్ధిపేట వెళ్లే మార్గాలు ఉంటాయి. పడమర నుంచి తూర్పు వైపుగా ఉన్న హైదరాబాద్-వరంగల్ హైవేపై రాయగిరి, వంగపల్లి నుంచి క్షేత్రానికి మార్గాలున్నాయి. ఈ రెండింటి నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో క్షేత్రం ఉంటుంది.

### ● రైలుమార్గం



సికిందరాబాద్-వరంగల్ వెళ్లేందుకు రైలు సౌకర్యం ఉండగా క్షేత్రానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో రాయగిరి రైల్వేస్టేషన్ ఉంది. ఇక్కడ కృష్ణా, పుష్‌పుల్, కాకతీయ రైళ్లకు హాల్టింగ్ ఉంది. ఇక్కడి నుంచి ఆటోల్లో, గుర్రపు టాంగాల్లో యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు.

### కొండపైకి వెళ్లాలంటే..

దివ్యక్షేత్రమైన గుట్టకు వివిధమార్గాల ద్వారా భక్తులు కొండకింద పాత, కొత్త బస్టాండులకు చేరుకుంటారు.

● నడకదారిన కొండపైకి వెళ్లాలనుకునే వారు పాతబస్టాండ్ సమీపంలోని వైకుంఠద్వారం నుంచి మెట్లమార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

● ఆర్టీసీ బస్సుల్లో అయితే పాత, కొత్తబస్టాండ్ నుంచి చేరుకోవాలి.

● కొత్త సమీపం లోనే భక్తుల కోసం లక్ష్మీపుష్కరిణి, అన్నదానం, సత్యదేవుడి వ్రతమండపాలు, తలనీలాల సమర్పణకు కల్యాణకట్ట, వాహన పూజలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది. సొంత వాహనాల్లో వచ్చే వారికి క్షేత్రం ఉత్తర దిశలో పార్కింగ్ సదుపాయం కల్పించారు. వాహనాల్లో కొండపైకి వెళ్లాలనుకుంటే రూ.500 రుసుం చెల్లించాల్సి ఉంటుంది. కొత్త బస్టాండ్ నుంచే భక్తులు వ్యక్తిగత వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో కొండపైకి చేరుకోవచ్చు.

### స్వామి దర్శనానికి ఇలా

● యాదగిరి కొండపైకి మెట్ల మార్గం, వ్యక్తిగత వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చిన భక్తులు మొదటగా బస్టాండ్ ఆవరణలోకి చేరుకుంటారు.

● ధర్మదర్శనం చేసుకోవాలనే భక్తులు క్యూకాంప్లెక్స్‌లో వెళ్లాలి. నాలుగు అంతస్థుల క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయం తూర్పు దిక్కులోని గోల్డెన్ క్యూలైన్ నుంచి తూర్పు రాజగోపురం గుండా రెండు వేర్వేరు క్యూలైన్ల గుండా లోనికి వెళ్లిన భక్తులు గర్భాలయంలో స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారు.

● ఒకవేళ స్నాన సంకల్పం చేసే దంపతులకు రూ.100 టికెట్‌తో కొండపైన విష్ణుపుష్కరిణి అందుబాటులో ఉంది.

● ప్రత్యేక దర్శనాలకు వెళ్లాలంటే కొండపైన బుకింగ్ కౌంటర్లలో ఒక్కరికి రూ.150 టికెట్ తీసుకోవాలి. అక్కడి నుంచి ఈశాన్య దిశలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్యూలైన్ ద్వారా తూర్పు రాజగోపురం ద్వారా ఆలయంలోకి చేరుకోవాలి.

● ఐదు నిమిషాల్లో స్వయంభువులను దర్శించుకోవాలనే భక్తుల కోసం రూ.300 బ్రేక్ దర్శనాలకు అవకాశం ఉంది. ఉదయం 9 నుంచి 10 గంటలు తిరిగి సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు మాత్రమే అవకాశంఉంటుంది. సంప్రదాయ దుస్తులు ధరించాలి. వీరికి ఉత్తర ద్వారం నుంచి అంతరాలయం ప్రవేశం ఉంటుంది.

● ఉభయ దర్శనాలతో పాటు బ్రేక్ దర్శనాలు ముగిసిన భక్తులు పశ్చిమ రాజగోపురం నుంచి బయటకు రావాలి.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)

### ప్రసాదాల కోసం..



ఆలయం ఉత్తర తిరువీధి నుంచి ఈశాన్య దిశకు వెళ్లగానే ప్రసాదాల కౌంటర్ అందుబాటులో ఉంటుంది. అక్కడి నుంచి మెట్లమార్గంలో శివాలయం సమీపంలో ప్రసాదాల టోకెన్ కౌంటర్లు ఉంటాయి. అక్కడ టోకెన్లు తీసుకున్న అనంతరం ఎగువన ఉన్న కౌంటర్లలో ప్రసాదాలను తీసుకోవాల్సి ఉంటుంది.

యాదగిరిగుట్ట పట్టణానికి 2 కిలోమీటర్ల దూరంలో పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఉంటుంది. పట్టణంలో నుంచి బస్సు సౌకర్యం లేదు. భక్తులు కాలినడన, వ్యక్తిగత వాహనాలు, గుర్రపు బండ్ల ద్వారా (టాంగాలు) రోడ్డు మార్గంలో ఇక్కడకు చేరుకుంటారు.

### బస చేసేందుకు



క్షేత్రంలో భక్తులు బస చేసేందుకు అధికారులు పలుచోట్ల సత్రాలు, అతిథిగృహాలను ఏర్పాటు చేశారు. ఉత్తరదిశలో ఉన్న గుట్టపై 13.26 ఎకరాల్లో రాష్ట్రపతి, ప్రధానితో పాటు విదేశీ అతిథులు విడిది చేసేందుకు రూ.115.03కోట్లతో 13 సూట్లు నిర్మించారు.

● సాధారణ భక్తుల విడిది కోసం కొండకింద తులసీ కాటేజీలో నృసింహ, లక్ష్మీ, ఆండాళ్ సదనాలు అందుబాటులో ఉన్నాయి.

● ఒక్కొక్క సదనం 100గదులతో నిర్మించగా దీని చుట్టు పక్కల కుల సత్రాలు కూడా వెలిశాయి.

● సురేంద్రపురి నుంచి దారి పొడవున పట్టణంలో ప్రైవేట్ లాడ్జీలు అందుబాటులో ఉంటాయి.



| సత్రాలు | ఫోన్ నంబర్లు |
|---|---|
| యాదగిరిగుట్ట దేవస్థానం | 8688322624 (తులసీ కాటేజీ) |
| ఆర్యవైశ్య సత్రం | 9963610499 |
| కుమ్మరి సత్రం | 9701373039 |
| రెడ్డి సత్రం | 7382616626 |
| పద్మశాలిసత్రం | 9515486663, 9515486664 |
| గౌడ సత్రం | 6300793995 |
| వంజర సత్రం | 9490570841 |
| మున్నూరు సత్రం | 6281121709 |
| కుర్మ సత్రం | 9848355497 |



ఆంధ్రజ్యోతి గైడ్

## క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు



ఆంజనేయస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

భువనగిరి అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్యకల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేదమంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలు, నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను నిర్వహించారు. శివాలయంలో రామలింగేశ్వరస్వామికి నిత్యపూజలు, నిత్యరుద్రహవనం శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.11,75,148 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా, నూతనంగా యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హనుమంతురావు తొలిసారి స్వామివారి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి స్వామివారి చిత్రపటాన్ని, డీఈవో దోర్బల భాస్కరశర్మ లడ్డూ ప్రసాదం అందజేశారు. దేవాదాయ శాఖ కమిషనర్‌గా కొనసాగిన హనుమంతరావు కలెక్టర్‌గా జిల్లాకు బదిలీపై వచ్చారు.

## గనుల నిర్వహణలో మైహోం సంస్థకు అవార్డులు



బహుమతులు అందజేస్తున్న మైన్స్ డైరెక్టర్ ఉమేష్ మధకర్‌రావు

మేళ్లచెర్వు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సున్నపురాయి గనుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటించినందుకు సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని మైహోం సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందజేసింది. చింతలపాలెం మండలంలో సున్నపురాయి గనులభద్రతా వారోత్సవాలు-2024 జోనల్ స్థాయి ముగింపు సమావేశాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ్లచెర్వు మండలంలోని మైహోం పరిశ్రమ నిర్వహిస్తున్న వేపలమాదారం మైన్స్‌కు గ్రూప్-సీ విభాగంలో ప్రథమ బహుమతి, చౌటపల్లి మైన్స్‌కు గ్రూప్-బీ విభాగంలో ద్వితీయ బహుమతులు లభించాయి. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ ఉమేష్ మధకర్‌రావు అవార్డును మైహోం సంస్థ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మైహోం ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డులు లభించాయన్నారు. ఉద్యోగుల సమష్టి కృషి, యజమాన్యం సహకారంతో అవార్డులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో మైన్స్ జీఎం శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్‌కు సీఎం అభినందన

మోత్కూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మంగళవారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళనకు మద్దతుగా ఎమ్మెల్యే మందుల సామేల్ ఈ నెల 27న యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయకుంట బ్రిడ్జి వద్ద మూసీ ఒడ్డున రైతులతో నిర్వహించిన సభ విజయవంతమైంది. సభ విజయవంతంగా నిర్వహించిన ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే సామేల్‌ను సీఎం అభినందించారు.



సామేల్‌ను అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## ఉమ్మడి జిల్లా వాసులకు సేవా పురస్కారాలు



ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నుంచి యంగ్ ఇండియన్ పురస్కార్ అవార్డును అందుకుంటున్న శ్యాంసుందర్, నాగరాజును అభినందిస్తున్న సజ్జనార్

డిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా డిండి మండలం గోనకోలు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బీసుమళ్ల శ్యాంసుందర్‌కు యంగ్ ఇండియన్ సేవా పురస్కార్-2024 అందుకున్నారు. పురస్కారాన్ని సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ స్థాపకుడు బాలు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అందజేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న శ్యాంసుందర్ అంధుల కోసం యూపీఎస్‌సీ సిలబస్‌ను ఆడియో రికార్డ్ చేయించి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారిని ఆసుపత్రులలో చేర్పించడం, ఆపదలో ఉన్నవారికి రక్తదానం, నిరుపేదలకు వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. ఆయన సేవలను గుర్తించి క్లబ్ ఈ పురస్కారాన్ని అందజేసింది.

### మిర్యాలగూడ యువకుడికి జాతీయ సేవా పురస్కారం

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఉబ్బపల్లి నాగరాజు జాతీయ సేవా పురస్కార్ అందుకున్నారు. 18సార్లు రక్తదానం చేసిన నాగరాజు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంటారు. నాగరాజు ఔదార్యాన్ని గుర్తించిన యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ సేవా అవార్డు పురస్కారానికి ఎంపిక చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, క్లబ్ చైర్మన్ జే. బాలు పురస్కారాన్ని అందజేసినట్లు నాగరాజు తెలిపారు. కాగా నాగరాజును స్వచ్ఛంద సంస్థల సభ్యులు అభినందించారు.

## పోటాపోటీగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలకేంద్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కబడ్డీ పోటీలు పోటాపోటీగా సాగాయి. పోటీల్లో మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ డివిజన్లకు చెందిన సుమారు 300 మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. అండర్-17 బాలుర విభాగంలో నల్లగొండ డివిజన్ జట్టు ప్రథమ స్థానాన్ని, మిర్యాలగూడ డివిజన్ జట్టు రెండో స్థానాన్ని, బాలికల విభాగంలో మొదటి స్థానాన్ని మిర్యాలగూడ, రెండో స్థానంలో నల్లగొండ డివిజన్ నిలిచింది. అండర్-14 బాలుర విభాగంలో మొదటి స్థానాన్ని దేవరకొండ, రెండో స్థానంలో మిర్యాలగూడ డివిజన్లు నిలవగా, బాలికల విభాగంలో మొదటి స్థానంలో దేవరకొండ, రెండో స్థానంలో నల్లగొండ డివిజన్ నిలిచాయి. ఆయా విభాగాల జట్ల నుంచి ఏడుగురు చొప్పున ఎంపిక చేసి జిల్లా జట్టును ఏర్పాటు చేయనున్నారు. నవంబరు 2న యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆయా జట్లు పాల్గొంటాయని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుబాటి విమల, మిర్యాలగూడ డివిజన్ సెక్రటరీ కోడుమూరు వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు.



అండర్-17 విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన నల్లగొండ కబడ్డీ జట్టు

### క్రీడలతో మానసిక స్థైర్యం

క్రీడల ద్వారా విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యం పెంపొందుతుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14, 17 కబడ్డీ పోటీలను ఆయన జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డితో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కాగా మండల కాంగ్రెస్ నాయకుడు పగడాల సైదులుయాదవ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వీరశేఖర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కలసాని చంద్రశేఖర్, నాయకులు ఆంగోతు భగవాన్ నాయక్, రమావత్ కృష్ణానాయక్, శాగం లింగారెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పిట్టల కృష్ణ, రమావత్ లాలునాయక్, శాగం నాగిరెడ్డి, శాగం అంజిరెడ్డి, పిట్టల తిరుమల్, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మూడు నెలలు.. 14 రాష్ట్రాల్లో పర్యటన

● ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన డిండి వాసి నగేష్

గుర్రంపోడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన జానపాటి నగేష్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసుకున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా మూడు నెలల్లో(వివిధ కాలాల్లో) దేశంలోని 14 రాష్ట్రాల్లో పర్యటించి ఈ రికార్డు సాధించారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సర్టిఫికెట్‌ను అందజేసింది. 2019 నుంచి నగేష్ ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని కేరళ, రాజస్థాన్, హర్యానా, గోవా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఛండీగఢ్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించారు. ఈ ఏడాదితో ప్రయాణాన్ని ముగించాడు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి ప్రజల జీవన విధానం, అక్షరాస్యత, విద్య, వైద్య, ఆహారపు అలవాట్లు, సంస్కృతి సంప్రదాయాలను అధ్యయనం చేశారు.



సర్టిఫికెట్‌తో నగేష్

## కరాటేలో రాష్ట్రస్థాయి పోటీలకు అక్కాచెల్లెళ్లు





రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నవ్యశ్రీ, ఆరాధ్య

ఆత్మకూరు(ఎం), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన అక్కాచెల్లెలు జెట్ట నవ్యశ్రీ, జెట్ట ఆరాధ్య రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆత్మకూరు(ఎం) ఉన్నత పాఠశాలకకు చెందిన 10వతరగతి విద్యార్థిని జెట్ట నవ్యశ్రీ 36 కిలోల బాలికల అండర్-17 విభాగంలో, 8వ తరగతి చదువుతున్న జెట్ట ఆరాధ్య, బాలికల అండర్-14లో 34 కిలోల విభాగంలో పోటీపడ్డారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వీరిద్దరూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యార్థుల తండ్రి జెట్ట శ్రీనివాస్ తెలిపారు. త్వరలో సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినులు నవ్యశ్రీ, ఆరాధ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## కోదాడలో ముందస్తు దీపావళి వేడుకలు



కోదాడ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడలోని మేళ్లచెర్వు రోడ్డులో ఎస్ఆర్ఎం పాఠశాలలో మంగళవారం ముందస్తు దీపావళి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగు రంగుల ముగ్గులు వేసి దీపాలు వెలిగించి ఆట-పాటలతో సందడి చేశారు. వివిధ దేవతామూర్తుల అలంకారాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం నరకాసురుని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ అని అభివర్ణించారు. ప్రతిఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగను నిర్వహించుకోవాలన్నారు.

## వెలుగు దివ్వెలు

ఆకర్షణీయంగా మట్టి ప్రమిదలు, కుండలు, బొమ్మలు





భువనగిరిలోని కుమ్మరిబజార్‌లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన వివిధ ఆకృతుల్లోని ప్రమిదలు, కుండలు, ఇతర మట్టి వస్తువులు

భువనగిరి టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : దీపావళి అంటేనే దీపాల పండుగ. ఈ పండుగలో రెడీమేడ్ బాణసంచా, పేనీలు, పూజా సామాగ్రితో సమానంగా చేతి ఉత్పత్తులైన మట్టి ప్రమిదలు, కుండలు, తులసికోటలు, బొమ్మలకు ప్రాధాన్యం ఉంటుంది. దీపావళి నుంచి కార్తీకమాసం ముగిసే వరకూ పలువురు ఇంటిముందు మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తుంటారు. దీపావళి ప్రత్యేకతలైన లక్ష్మీ పూజలు, కేదారేశ్వరీ నోములలో మట్టి ప్రమిదలను, కొత్తకుండలను వినియోగించడం సంప్రదాయం. అంతేకాక దీపావళి రోజునే పాత తులసి తొట్ల స్థానాన్నే నూతన తొట్లను ఏర్పాటు చేస్తారు. కుమార్తెలు ఉన్న ఇళ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటుచేయడం వాటిలో తప్పనిసరిగా ఇతరాలతో పాటు మట్టి తొట్లు, బొమ్మలు వినియోగించడం ఆచారంగా వస్తోంది. ఈ మేరకు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడలో విక్రయానికి ఉంచిన మట్టి ప్రమిదలు, కుండలు, బొమ్మలు, తులసి తొట్లతో ఆ ప్రాంతంలో దీపావళి కాంతులు పరుచుకున్నాయి.



మార్కెట్‌లో వివిధ ఆకృతుల్లో ప్రమిదలు ఆకట్టుకుంటున్నాయి. కుండీల్లో, తాబేలు, హంస, కొబ్బరికాయ ఆకారం, హారతి పళ్లెం, పూర్ణకుంభం ఆకారాల్లో ప్రమిదలు లభిస్తున్నాయి. చూడముచ్చటగా ఉండటంతో ప్రజలు ఎక్కువగా వీటిని కొనుగోలు చేస్తున్నారు.

# స్వీయ జాగ్రత్తతో ఆరోగ్యం పదిలం

ఆంధ్రజ్యోతి జన వాక్యం

రుచి కోసం తింటున్న స్ట్రీట్ ఫుడ్ ఆరోగ్యాన్ని హడలెత్తిస్తోంది. మితిమీరిన రసాయనాలతో కూడిన మసాలాలు దట్టిస్తుండడంతో వస్తున్న సువాసనలతో ముఖ్యంగా యువత స్ట్రీట్ ఫుడ్‌కు అలవడుతోంది. ఉమ్మడి జిల్లాలో ఫాస్ట్ ఫుడ్, శవర్మా, చికెన్ ఫ్రై ఐటమ్స్, మోమోస్, మయనీస్, గప్‌చుప్ సెంటర్లు ఉన్నాయి. తాత్కాలికంగా ఆకలి తీరినా శాశ్వత అనారోగ్యానికి కారణమయ్యే బ్యాక్టీరియా, రసాయనాలు వంట్లోకి చేరుతున్నాయని గమనించలేకపోతున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో మోమోస్ తిని ఓ మహిళ మృతిచెందగా 50 మందికి పైగా ఆస్పత్రుల పాలయ్యారు. స్వీయ జాగ్రత్తే మంచిదని పలువురు పేర్కొంటున్నారు.

● భువనగిరి టౌన్, (ఆంధ్రజ్యోతి)

### జాగ్రత్తగా ఉండాలి



అనారోగ్యానికి ప్రధాన కారణం తీసుకునే ఆహారమే. ముఖ్యంగా రోడ్ల వెంట విక్రయించే ఫాస్ట్ ఫుడ్‌లో వినియోగించే నాసిరకమైన మయనీస్, సాస్‌లతో గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, రక్తప్రసరణ, మితిమీరిన స్పైసీ రుచితో ఉదర సమస్యలు పెరుగుతున్నాయి. అంతేకాక యువకులలో గుండెపోటు, కొలెస్ట్రాల్, షుగర్ పెరగడానికి స్ట్రీట్ ఫుడ్ ప్రధాన కారణం .

● డాక్టర్ ఎండీ. ఓవైసీ, భువనగిరి.

### ఫిట్‌నెస్ కోల్పోతున్న యువత



రుచుల కోసం రసాయనాలతో కూడిన నాసిరకమైన ఆహారం తీసుకునే యువత సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఫిట్‌నెస్ కోల్పోతున్నారు. వయస్సుకు తగిన ఆరోగ్యానికి దూరమ వుతున్నారు. చిన్నవయస్సులోనే ఆసుపత్రులకు వెళ్తున్నవారి సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం స్ట్రీట్ ఫుడ్డే. కల్తీ నూనె, రసాయనాలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి.

● ఆకుల భవానీ చందర్, ఏబీసీ ఫిట్‌నెస్ స్టూడియో, భువనగిరి.

### యువతకు క్రీడలపై ఆసక్తి తగ్గుతోంది



గతంతో పోలిస్తే యువత, విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి తగ్గుతోంది. ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు వాకర్స్‌లో యువతే అధికంగా ఉండే వారు. నేడు అందుకు భిన్నంగా యువత బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కన్పిస్తున్నారు. మారిన అలవాట్లతో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఇప్పటికైనా యువత అప్రమత్తమై ఆరోగ్య రక్షణకు కల్తీ ఫాస్ట్ ఫుడ్‌ను త్యజించాలి.

● గోపాల్, యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి

### కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



కల్తీ ఆహార పదార్థాలు విక్రయించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. గతంలో ఫాస్ట్, స్ట్రీట్ ఫుడ్‌ను ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడే తీసుకునే వారు. కానీ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆన్‌లైన్‌లో పెడుతున్న ఆర్డర్స్‌తో కల్తీ ఫాస్ట్ ఫుడ్ ఇంటి గుమ్మంలోకి వస్తోంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం నాసిరకమైన స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండడమే మంచిది.

● బొక్క రాంబాయి, సామాజిక కార్యకర్త, భువనగిరి.

# 8897281111తో సమగ్ర సమాచారం

▸▸ అందుబాటులోకి కాటన్ ప్రాక్యూర్‌మెంట్ సిస్టం వాట్సాప్ హెల్ప్‌లైన్ ▸▸ పత్తి రైతులకు ఉపయోగకరం






పత్తి కొనుగోలు కేంద్రాలు, నాణ్యత, మద్దతు ధరలు తదితర సమాచారం తెలుసుకునేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) 'కాట్ అల్లై' హెల్ప్ లైన్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, తేమ శాతం ఎంత ఉండాలి, అమ్మకాల తక్‌పట్టి వివరాలు, బిల్లు చెల్లింపు స్థితి, సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఎంత సమయం వేచి ఉండాలి తదితర వివారాలు తెలుసుకోవచ్చని సీసీఐ అధికారులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి,మోత్కూరు)

రైతులు తమ స్మార్ట్ ఫోన్‌లో 8897281111 నంబరును ఫీడ్ చేసుకుని వాట్సాప్ ఓపెన్ చేసి 'హాయ్' అని పెడితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కాటన్ ప్రొక్యూర్‌మెంటు సిస్టం వాట్సాప్ హెల్ప్‌లైన్ ఓపెన్ అవుతుంది. అందులో పత్తి రకాలు, వాటి ప్రభుత్వ మద్దతు ధర, తేమ శాతం, పత్తి విక్రయ నియమ నిబంధనలు, పత్తి బిల్లు చెల్లించే విధానం తదితర వివరాలతో కూడిన బ్యానర్ కన్పిస్తుంది. ఇందులో ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఏదో ఒకటి ఎంచుకోవాలి. ఆ తర్వాత 'ఈ రోజు నేను మీకు ఎలా సహాయపడగలనో తెలియజేయండి' అని మెసేజ్ వస్తుంది. దాని వెంట ఒక లిస్టు వస్తుంది. ఆ లిస్టులో అర్హత తనిఖీ, విక్రయ సమాచారం, తక్‌పట్టి వివరాలు, కేంద్రంలో వేచి ఉండే సమయం, ఫిర్యాదు చేయండి అన్న ఆప్షన్స్ ఉంటాయి. వాటిల్లో రైతు తనకు అవసరమైన దాన్ని ఎంచుకుని పంపితే(సెండ్ కొడితే) వివరాలు వస్తాయి.

### సందేశాలు ఇలా..

ఈ యాప్‌తో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, కొనుగోలు కేంద్రంలో పత్తి వాహనాల రద్దీ ఎలా ఉంది, కొనుగోలుదారు(బయ్యర్) వివరం, అమ్మిన తర్వాత తక్‌పట్టి వవరాలు నమోదు చేస్తే పేమెంటు స్థితి తెలుస్తుంది. రైతులు తమకు ఎలాంటి అన్యాయం జరిగినా యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై, అమ్మకాలు జరిగితే యాప్‌తో చేకూరే పూర్తి ప్రయోజనాలేమిటన్నది తెలుస్తుందంటున్నారు.

### గతంలో ఇలా..

రైతులు వాహనాల్లో పత్తి నింపుకుని కొనుగోలు కేంద్రానికి వెళ్లే వరకు అక్కడ వాహనాల సీరియల్ ఎంత ఉంది అనేది తెలిసేది కాదు. అక్కడికి వెళ్లాక తిరిగి రాలేక వారు కొనే వరకు సీరియల్‌లో పెట్టి వేచి ఉండాల్సి వచ్చేది. అమ్మిన తర్వాత బిల్లు చేయించుకుని వచ్చే వారు. బిల్లు సకాలంలో రాకపోతే మార్కెట్ కార్యాలయం, సీసీఐ కొనుగోలు కేంద్రం చుట్టూ తిరగాల్సి వచ్చేది. వివరాలు తెలుసుకోవడానికి అక్కడకు వెళితే రైతుకు ఆ రోజంతా వృథా అయ్యేది. ఇప్పుడు ఇంటి వద్ద నుంచే ఫోన్‌లో వాట్సాప్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7.13 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,00,461 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 5,34,966 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో 78,079 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఉమ్మడి జిల్లాలో 49.94 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. యాదాద్రి భువనగిరి జిల్లాలో 12, నల్లగొండ జిల్లాలో 23, సూర్యాపేట జిల్లాలో ఆరు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిఉంది. ఈ నెల 15న నల్లగొండలో సీసీఐ కాటన్ కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.

### చికెన్ ధరలు

| జిల్లా | లైవ్ | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| యాదాద్రి | రూ.150 | 230 | 260 |
| సూర్యాపేట | రూ.130 | 200 | 230 |
| నల్లగొండ | రూ.145 | 212 | 240 |

### సాగర్ సమాచారం

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి మట్టం | 590.00 అడుగులు |
| టీఎంసీలు | 312.0450 |
| ప్రస్తుత నీటి మట్టం | 590 |
| టీఎంసీలు | 312.0450 |
| ఎడమకాల్వకు నీటి విడుదల | 7,110 |
| కుడికాల్వకు | 10,120 |
| విద్యుత్ కేంద్రం ద్వారా | 29,476 |
| క్రస్ట్ గేట్ల ద్వారా | 19,880 |
| ఎస్ఎల్‌బీసీ ద్వారా | 2,400 క్యూసెక్కులు |
| వరద కాల్వ ద్వారా | 400 క్యూసెక్కులు |
| ఇన్‌ఫ్లో | 67,664 క్యూసెక్కులు |
| అవుట్‌ఫ్లో | 69,386 క్యూసెక్కులు |
| ఎన్ని గేట్ల ద్వారా | 2 |

### పులిచింతల ప్రాజెక్టు

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి నిల్వ | 45.77 టీఎంసీలు |
| ప్రస్తుత నీటి నిల్వ | 43.79 టీఎంసీలు |
| పులిచింతలకు నీటి రాక | 50,914 క్యూసెక్కులు |
| అవుట్‌ఫ్లో | 44,274 క్యూసెక్కులు |
| ఎన్ని గేట్ల ద్వారా | 2 |

### మూసీ నీటిమట్టం

| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి మట్టం | 645 అడుగులు |
| టీఎంసీలు | 4.46 |
| ప్రస్తుత నీటి మట్టం | 644 అడుగులు |
| టీఎంసీలు | 4.18 |
| ఎన్ని గేట్ల ద్వారా | 1 గేటు |
| ఇన్‌ఫ్లో | 908. 09 క్యూసెక్కులు |
| అవుట్‌ఫ్లో | 728.54 క్యూసెక్కులు |

# లారీ ఢీకొని ట్రాలీ ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

వేములపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పండ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాలీ ఆటోను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామశివారులో మంగళవారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా కోసూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన పగిడిపత్తి నర్సయ్య, అదే గ్రామానికి చెందిన ఉయ్యాల రమేష్, దొడ్లేరు గ్రామానికి చెందిన ఖాసీం సాయబ్ పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో పండ్లు కొనుగోలు చేసేందుకు మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన బాజీ సైదా ట్రాలీ ఆటోలో హైదరాబాద్‌కు బయలుదేరారు. మంగళవారం ఉదయం పండ్లను లోడ్ చేసిన నలుగురు తిరిగి తమ స్వగ్రామమైన ఆంధ్రలోని అనంతవరానికి ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం శెట్టిపాలెం గ్రామ శివారులోని నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై గల మహాతేజ మిల్లు వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ అతివేగంగా వచ్చి పండ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాలీ ఆటోను ఢీకొని వెళ్లిపోయింది. దీంతో ట్రాలీ ఆటో బోల్తా పడడంతో నర్సయ్య, ఖాసీం సాయబ్, డ్రైవర్ బాజీ సైదా గాయపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందిన తర్వాత వారు తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన సీతాఫలాలు, బత్తాయి, కమలా, యాపిల్ పండ్లు రోడ్లుపై పడి దెబ్బతినడంతో ఆర్థికంగా నష్టపోయామని వారు వాపోయారు.



బోల్తా పడిన పండ్ల లోడు ఆటో ట్రాలీ

### బయోమెట్రిక్, 75 శాతం హాజరు తప్పనిసరి

నల్లగొండటౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో 75శాతం హాజరు నిబంధనను విధిగా పాటించాలని రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు ఆధారంగానే విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని, బయోమెట్రిక్ విధానంలో హాజరును పొందుపరచాలని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరును విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు తెలియ జేయాలని కళాశాలల ప్రిన్సిపాళ్లకు సూచించారు.

### మహిళలకు బహుమతులు

దేవరకొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి: దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు నల్లగొండ జిల్లా దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రామేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ డిపో నుంచి హైదరాబాద్ - నాగార్జునసాగర్, మాచర్ల రూట్లలో నడుస్తున్న డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలు టిక్కెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్‌రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్సుల్లో వేయాలని సూచించారు. నవంబరు 1 నుంచి ప్రతి 15 రోజులకు ఒక్కసారి లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

### ఆరు నెలల జైలు

నల్లగొండ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ ప్రత్యేక సంచార ప్రథమ శ్రేణి న్యాయ స్థానం మంగళవారం తీర్పు చెప్పింది. సూర్యాపేట పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న తంగెళ్ల మల్లికార్జున్‌రెడ్డి, జిల్లాకేంద్రానికి చెందిన పజ్జూరి స్వామిగౌడ్‌కు చెల్లని చెక్కు ఇచ్చాడు. పజ్జూరి స్వామిగౌడ్ వద్ద మల్లికార్జున్‌రెడ్డి తన అవసరాల నిమిత్తం 2015 జనవరి 15వ తేదీన రూ.3లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చేందుకు మల్లిఖార్జున్‌రెడ్డి తన బ్యాంక్ చెక్కును రూ.2.50 లక్షలకు బాధితుడు స్వామిగౌడ్‌కు ఇచ్చాడు. ఆయన బ్యాంకులో డిపాజిట్ చేశాడు. చెక్కు చెల్లదని, ఖాతా మూసివేసినట్లు బ్యాంకు తిరస్కరించింది. దీంతో బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇరుపక్షాల వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడు మల్లిఖార్జున్ రెడ్డిని దోషిగా తేల్చారు. బాధితుడికి నష్టపరిహారంగా కింద రూ.2.50లక్షలు చెల్లించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

# చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

నిడమనూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చికిత్సపొందుతూ వ్యక్తి మృతిచెందాడు. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామ పంచాయతీ శివారు మునగబావిగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన చినమట్టయ్య, నాశనబోయిన మొగులయ్య సోమవారం హాలియాలో కూలి పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తున్నారు. నిడమనూరు మండలం వేంపాడ్ శివారులో సాయిబాబా విగ్రహం సమీపంలో ఎదురుగా మిర్యాలగూడ నుంచి హాలియా వైపు అతివేగంగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్ వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గుండెబోయిన చినమట్టయ్య(59)ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన మట్టయ్య కుమారుడు వాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



వలిగొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నర్సయ్య గూడెం గ్రామసమీపంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహంపై పసుపు, నలుపు చెక్కుల చొక్కా నీలంరంగు లుంగీ ఉందని, తెలుపు రంగు జుట్టు, గడ్డం ఉంది. మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గుర్తుపట్టగలిగిన వారు ఇతర వివరాలకు వలిగొండ ఎస్‌హెచ్‌వోను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి

మిర్యాలగూడ రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ మండల 8వ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పేదల ప్రజలపై ధరల భారాలను మోపుతోందన్నారు. ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉండడానికి ఇల్లు, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి కావొస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్‌చంద్ర, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

# మూసీని థేమ్స్ నదిలా అభివృద్ధి చేద్దాం: విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): లండన్‌లో ఉన్న థేమ్స్ నదిలా మూసీ నదిని అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. లండన్ పర్యటనలో భాగంగా మంగళవారం అక్కడి ఎన్ఆర్ఐలు ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్ఆర్ఐలు చేసిన కృషి అభినందనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన 10నెలల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి వివిధ దేశాలను సందర్శించి, ప్రవాస భారతీయుల నుంచి రూ.40వేల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణలోని యువత ప్రపంచంలోని ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీ పడేలా మూసీ నదిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. లండన్‌లోని థేమ్స్ నది, సీయోల్‌లో ఉన్న చింగే చాంగ్ నదుల కన్నా రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దనుందన్నారు. ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు గంప వేణుగోపాల్, సుధాకర్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న విప్ బీర్ల అయిలయ్య

# 35కిలోల గంజాయి స్వాధీనం

భువనగిరి రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు 35కిలోల గంజాయిని తరలిస్తున్న నలుగురిని భువనగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వారణాసి సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలో పోలీసులు మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఓ కారును తనిఖీ చేశారు. కారులో ఇద్దరు వ్యక్తులు సుమారు 35కిలోల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ కారును వెనుక నుంచి మరో కారులో ఇద్దరు అనుసరిస్తున్నట్లు తెలుసుకుని రెండు కార్లు, నలు గురు వ్యక్తులను, వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు విచారణలో అంగీకరించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తివివరాలు దర్యాప్తు అనంతరం వివరిస్తామని ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

# స్మార్ట్ ఫోన్ కొనివ్వలేదని బలవన్మరణం

● యాదాద్రిభువనగిరి జిల్లాలో ఘటన

రామన్నపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ కొనివ్వడం లేదనే మనస్తాపంతో కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మహంకాళి నర్సింహ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు శివ(15) ఉన్నారు. శివ గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి వరకు చదివి మధ్యలో మానేసి హార్వెస్టర్ యంత్రంపై హెల్పర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తనకు స్మార్ట్ ఫోన్ కొనివ్వాలని పది రోజులుగా తండ్రిని అడుగుతున్నాడు. తన వద్ద డబ్బులు లేవని, తాను స్మార్ట్‌ఫోన్ కొనివ్వలేనని నర్సింహ కుమారుడికి చెప్పాడు. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన శివ ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకున్నాడు. సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటికి వచ్చిన నర్సింహ కుమారుడు దూలానికి వేలాడుతుండడంతో వెంటనే కిందికి దించి చూడగా, అప్పటికే శివ మృతిచెంది ఉన్నాడు. తండ్రి నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం గ్రామంలో శివ అంత్యక్రియలు నిర్వహించారు.

# కార్తీక వ్రతాలకు సర్వం సిద్ధం

● రేపు ఆలయ కైంకర్యాల వేళల్లో మార్పులు ● కార్తీక పౌర్ణమి రోజున ఎనిమిది విడతల్లో వ్రతాలు ● గుట్ట ఈవో భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలో సత్యదేవుడి వ్రతాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యాదగిరిగుట్ట దేవస్థాన ఈవో భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరికొండపై ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తులు సత్యదేవుడి వ్రతాలు ఆచరించి, తమ మొక్కులు చెల్లించుకుంటారన్నారు. భక్తులు సామూహికంగా చేపట్టే వ్రతాల కోసం కొండకింద వ్రత మండపాలు సిద్ధం చేశామన్నారు. గత సంవత్సరం 18,253 మంది దంపతులు వ్రతాలు నిర్వహించారని, ఈసారి అంతకు మించిన అంచనాలతో వసతులు సిద్ధం చేస్తున్నామన్నారు. నవంబరు 2న ప్రారంభమయ్యే వ్రతాలు డిసెంబరు ఒకటో తేదీ వరకు ఆరు విడతలు, కార్తీక పౌర్ణమి (నవంబరు 15) ఉదయం 5.30గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు ఎనిమిది విడతల్లో వ్రతాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతీ రెండు గంటలకు ఒక బ్యాచ్ కూర్చుంటుందన్నారు. 30 రోజులపాటు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు వ్రతాలు నిర్వహిస్తామన్నారు. కొండకింద వ్రత మండపంలోని హాల్‌లో వ్రతాలు నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామన్నారు.



మాట్లాడుతున్న ఈవో భాస్కర్‌రావు

### భక్తులకు సౌకర్యాలు

దీపావళి పర్వదినాన (ఈ నెల 31న) ఆలయ కైంకర్యాల వేళల్లో మార్పులు చేయగా, ఆరు విడతల్లో వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3.30 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, 8.15 గంటలకు సర్వ దర్శనం ప్రారంభించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐదు బ్యాచ్‌ల చొప్పున వ్రతాలు నిర్వహిస్తుండగా, కార్తీక పౌర్ణమి రోజున ఎనిమిది బ్యాచ్‌ల్లో వ్రతాలు కొనసాగుతాయన్నారు. కొండపైన శివాలయంలో సాయంత్రం ఆకాశదీపారాధన చేపట్టనున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం వ్రత మండపాల ప్రాంగణంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కానుందని, ఇక్కడ వ్రతాలు చేసే భక్తులకు వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తుల సౌకరార్థం తాగునీటి వసతి, ప్రసాదాలు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఒక టికెట్టుపై దంపతులతో పాటు ఇద్దరు పిల్లలను హాల్‌లోకి అనుమతిస్తామన్నారు. వ్రత టికెట్టు ధరలు పెంచకుండా పాత ధరలకే రూ.800లు వసూలు చేయనున్నట్లు వివరించారు.

## 'అక్షరాస్యతతోనే అభివృద్ధి'

చిట్యాల, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) : అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు అన్నారు. తన రైస్‌మిల్లులో పనిచేసే బీహార్ వలస కార్మికుల పిల్లలను మంగళవారం చిట్యాలలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయలు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరాగా ఆయన సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి సత్తయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల కొలిక్కి



(5 పేజీ తరువాయి) వహిస్తున్నారు. రిజర్వాయర్‌లో ఇప్పటికే 0.10టీఎంసీల వరకు నీరు చేరింది. నాలుగు నియోజకవర్గాలు 90 గ్రామాలు ఏఎమ్మార్పీ ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరందుతుంది. నల్లగొండ సమీపంలోని పానగల్‌లోని ఉదయసముద్రం రిజర్వాయర్ నుంచి అండర్ టన్నెల్ ద్వారా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల వద్ద నిర్మించే రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి కుడి, ఎడమకాల్వల ద్వారా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారు. నార్కట్‌పల్లి నల్లగొండ, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, శాలిగౌరారం, కట్టంగూరు మండలాల్లో ఆయకట్టుకు నీరందనుంది.

### కాల్వలు మినహా అన్ని పనులు పూర్తి

బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు కింద 6.900కిలోమీటర్ల అప్రోచ్‌కాల్వ, 10.625 కిలోమీటర్ల అండర్‌టన్నెల్ పనులు, 0.302 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణం వంద శాతం పూర్తయ్యాయి. 16 మెగావాట్ల సామర్థ్యం ఉన్న రెండు మోటార్లు బిగించారు. అదేవిధంగా ప్రత్యేక సబ్‌స్టేషన్, పంపుహౌస్‌ల పనులన్నీ పూర్తయి అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం నీటి పంపింగ్ ఆటంకాల్లేకుండా సాగుతోంది.

### డిసెంబరు నాటికి పూర్తి ఆయకట్టుకు నీరు

బ్రాహ్మణవెల్లెంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పను లు దాదాపు పూర్తికావొచ్చాయి. డిసెంబరు నాటికి వంద శాతం మేర ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. భూసేకరణకు సంబంధించి అన్ని ఆటంకాలు తొలగిపోయాయి. పెండింగ్ కాల్వల పనులు కొనసాగుతున్నాయి. నిధుల కొరత లేకుండా అవసరమైన మే ర అందుబాటులో ఉన్నాయి. దీంతో భూసేకరణ, కాల్వల పనులకు నిధుల ఇబ్బంది లేకుండాపోయింది. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలో పనులు పూర్తిచేసి ఆయకట్టుకు నీరందిస్తాం.

- శ్రీనివాస్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ఈఈ

## మునుగోడు ఇన్‌చార్జి ఎంపీడీవోగా విజయ్ భాస్కర్

మునుగోడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మునుగోడు మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకుడు విజయ్‌భాస్కర్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలను మంగళవారం స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన పూజ సొంత జిల్లా సంగారెడ్డి ఏపీడీగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాల య సమావేశ మందిరంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో పూజ వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పార్టీల వివిధ పార్టీల నాయకులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, అర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈఈలు మణిదీప్, సతీష్‌రెడ్డి, వెంకట్‌రమణారెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

చిట్యాల, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చిట్యాల కాంప్లెక్స్ హెచ్‌ఎం గోగికార్ మాధవి కోరారు. మంగళవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఉర్దూ మీడియం స్కూల్, ముత్యాలమ్మగూడెం, వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణకుమారి, కౌసల్య, జుబీన్ సుల్తానా, సీఆర్పీ ప్రవళిక పాల్గొన్నారు.

## కార్మికులకు నిత్యావసరాలు

నార్కట్‌పల్లి, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) : నార్కట్‌పల్లి పీవీఆర్ చేతన స్కూల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు దీపావళి కానుకగా నిత్యావసర వస్తువులు ఎస్‌ఐ క్రాంతి కుమార్ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పుచ్చ కాయల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సుభాన్ పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నార్కట్‌పల్లి, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి): పత్తి కోనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు. మంగళవారం నార్కట్‌పల్లిలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రం ప్రారంభకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దండు రవి, దండు నాగరాజు, బుల్లెద్దు సైదులు, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



నల్లగొండలో రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నల్లగొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడంతో యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో ఆ సంఘం నాయకులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, కన్నెబోయిన సైదులు యాదవ్, చిన్నాల జానయ్య, అల్లి వేణు, మేకల యాదయ్య, మద్ది శ్రీనివాస్, నాగరాజు, క్రాంతి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లిలో యాదవ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, దొండ రమేశ్, బింగి కొండ య్య, శిరబోయిన రాజు, కన్నెబోయిన సైదులు, మట్టిపల్లి శ్రీనివాస్, బొబ్బిలి లింగయ్య, మేడబోయిన రాంబాబు, జెనిగె అయిలయ్య పాల్గొన్నారు.



## ఆయిల్‌పామ్‌తో లాభాల పంట

(5 పేజీ తరువాయి)

ఏర్పడ్డా ఆయిల్‌పామ్ మొక్క చనిపోదు. కాకపోతే ఆ సీజన్‌కు మాత్రం దిగుబడి తగ్గుతుంది. అంతే తప్ప మొక్క ఎండడం జరగదు.

**ఆం:** దిగుబడి ఎలా? ఎన్నేళ్లు ఆదాయం ఉంటుంది?

**సాయిబాబా:** ఆయిల్‌పామ్ సాగుచేస్తే మొదటి మూడేళ్ల వరకు దిగుబడి తీయకుండా చెట్టుబలంగా ఉండేలా పెంచాలి. ఆ తర్వాత ఏడాది నుంచి దిగుబడి తీసుకుంటే, దాదాపు 30 నుంచి 40 ఏళ్ల వరకు ఆయిల్‌పామ్ దిగుబడి వస్తూనే ఉంటుంది. ఎకరాకు కనీసం 12 నుంచి 18 మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వస్తుంది. కనీస పెట్టుబడితోనే ఈ దిగుబడి వస్తుంది. ప్రస్తుత మార్కెట్ ధర టన్నుకు రూ.17వేలవరకు ఉంది. సగటున టన్నుకు రూ.15వేల ధర దక్కుతుంది. ఆయిల్ ఫ్యాక్టరీకే నేరుగా అమ్ముతుండడంతో దళారుల బెడద, మార్కెటింగ్ ఇబ్బందులు ఉండవు.

## 'కేటీఆర్ డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలి'

శాలిగౌరారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వచ్ఛందంగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని శాలిగౌరారం మాజీ జడ్పీటీసీ నేముల వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ సభ్యత్వ నమోదులో నంబర్ వన్ స్థానంలో నిలపాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరేంద్రగౌడ్

రామగిరి, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ సభ్యత్వ నమోదులో జిల్లాను నంబర్ వన్ స్థానంలో నిలపాలని ఆ పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి వీరేంద్రగౌడ్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత, సీనియర్ సిటి జన్లు, మహిళలు బీజేపీ వైపే చూస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజాసమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, రావెళ్ల కాశమ్మ, కార్యకర్తలు ఉన్నారు.

## పక్షపాతంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

● రివర్ నిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది,

నల్లగొండ టౌన్, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి): పక్షవాతం స్ట్రోక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలు వురు వైద్యులు సూచించారు. ప్రపంచ స్ట్రోక్ డే (ప్రపంచ పక్షవాత దినోత్సవం) సందర్భంగా రివర్ నిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్షవాతాన్ని స్ట్రోక్‌గా పిలుస్తారన్నారు. స్ట్రోక్‌కు కారణాలు, లక్షణాలు నివారణ గురించి అవగాహన కల్పించడానికి అక్టోబర్ 29న ప్రపంచ స్ట్రోక్ డేని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ రాజేష్‌రెడ్డి, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ గౌతమ్, ఉద్యోగులు, వాకర్స్ అసోసియేషన్ తరుపున డాక్టర్ పుల్లారావు, బండారు ప్రసాద్ , ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, లయన్స్ క్లబ్ తరుపున కట్ట అనంతరెడ్డి, వంగాల అనిల్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి: పీఆర్‌టీయూ (టీజీ)

నార్కట్‌పల్లి, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్‌టీయూ (టీజీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదులో భాగంగా మంగళవారం నార్కట్‌పల్లిలో ఆయన పీఆర్‌టీయూ (టీజీ) రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఉమాకర్‌రెడ్డి, డాక్టర్. చిలుముల బాల్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చిలో జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరును ఇప్పటికే టీజేఏసీగా ఏర్పడిన 39 సంఘాలు ఏకగ్రీవంగా ప్రతిపాదించాయని తెలిపారు. వచ్చే నెల 6 వరకు ఓటరు నమోదుకు తుది గడువు ఉన్నందున ఉపాధ్యాయ ఓటర్లుగా సుమారు 30 వేల నుంచి 35 వేల వరకు నమోదవుతారని అంచనా వేస్తున్నామని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిమళ్ల మణిరాజు,కొడిదల శంకర్, గాదె లింగస్వామి, బాలాజీ, కళింగచారి, మల్లెపాక వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాగరాజుకు సర్దార్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం



జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకుంటున్న దైద నాగరాజు

నార్కట్‌పల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లికి చెందిన సామాజిక సేవా కార్యకర్త మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ పుర స్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత భారత వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు డాక్టర్ శాంతా బాయి, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యుడు డాక్టర్ నాలేశ్వరం శంకరం చేతుల మీదు గా పురస్కారాన్ని అందుకు న్నారు. మనం సంస్థను ఏర్పాటు చేసి ప్రతిరోజూ బాటసారుల ఆకలి తీరుస్తున్నందుకు పురస్కా రానికి ఎంపిక చేశారు.



## క్యూబాకు మద్దతుగా సీఐటీయూ ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధ విధానాలను ఖండిస్తూ, క్యూబాకు అండగా నిలబడదామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సీఐటీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

శాలిగౌరారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పాల్వాయి వెంకటేష్, క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి ఈ లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన రమణారెడ్డి

దేవరకొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి: దేవరకొండ నూతన ఆర్డీవోగా ఎస్.రమణారెడ్డి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన శ్రీరాములు గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీకాగా, హైదరాబాద్‌లో ఆర్డీవోగా పనిచేసిన రమణారెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో రమణారెడ్డికి తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఆర్డీవో కార్యాలయ అధికారులు అయూబ్‌ఖాన్, ముబీన్, సిరాజ్‌ఖాన్ తదితరులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి కోమటిరెడ్డిని కలిసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ రాజేచంద్ర పవార్

# అన్ని రంగాల్లో ముందుంచాలి

### మంత్రి కోమటిరెడి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నూతన కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు తీసుకున్న ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వాటి ప్రాధాన్యాల ప్రకారం పూర్తి చేయాలన్నారు. ధాన్యం సేకరణ తదితర అంశాలపై మాట్లాడి, ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయడమేగా జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని కోరారు.

### విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వేసవిలో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు పట్టణంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఓవర్‌లోడ్ సమస్య లేకుండా అదనపు ట్రాన్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, సంచార ట్రాన్స్‌ఫార్మర్లను సైతం సిద్ధంగా ఉంచాలన్నారు. అందుకు అవసరమైన సామగ్రి, బడ్జెట్‌పై అంచనాలు రూపొందించి సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. సమావేశంలో ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ నవీద్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీసాయి స్త్రీల వైద్యశాల
ల్యాపరోస్కోపిక్ సెంటర్
24/7 Emergency Services
డా॥ సుష్మ
గైనకాలజీ & ప్రసూతి వైద్య సేవలు
ల్యాపరోస్కోపీ ద్వారా
గర్భసంచి ఆపరేషన్లు, గర్భసంచిలోని గడ్డలను తొలగించబడును.
7000+ Safe Deliveries
మా వైద్య సేవలు:
A/c ఆపరేషన్ థియేటర్, A/c Rooms
08689-243044


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నల్లగొండ జిల్లా రైతు మిత్రులకు, ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
నల్లమోతు భాస్కర్‌రావు
మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ
చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి
రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మిర్యాలగూడ


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దామరచర్ల మండల ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
ధీరావత్ మాలు, AEE
పి.నాగరాజు, AEE
ఎం. శ్రీనివాసులు, AEE
నీటిపారుదల శాఖ
దారమచర్ల


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
మరియు అక్షరమే అయుధంగా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సిబ్బందికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చండూరి నాగేంద్ర
పశువైద్యాధికారి త్రిపురారం


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దామరచర్ల
గ్రామ ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
happy diwali


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే అయుధంగా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సిబ్బందికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కున్‌రెడ్డి విజయకుమారి
త్రిపురారం ఎంపిడివో
సుధీర్ కుమార్,
త్రిపురారం ఎంపివో
పంచాయతీ కార్యదర్శులు
1. కె. రాజేంద్ర కుమార్, త్రిపురారం కార్యదర్శి,
2. ఎస్‌కె జాఫర్, పెద్దదేవులపల్లి కార్యదర్శి,
3. కె. మంగమ్మ,అల్వాల్‌పాడ్ కార్యదర్శి,
4. జి. అవినాష్, అంజనపల్లి కార్యదర్శి,
5. యం. సతీష్‌రెడ్డి, అన్నారం కార్యదర్శి,
6. కె. జ్యోతి,అప్పలమ్మగూడెం కార్యదర్శి,
7. ఎ. పల్లవి, బాబుసాయిపేట కార్యదర్శి,
8. ఉపేందర్, బడాయిగడ్డ కార్యదర్శి,
9. బి. రాధిక, బెజ్జికల్ కార్యదర్శి,
10. జి. అనిత బొర్రాయిపాలెం కార్యదర్శి,
11. ఎన్. లక్ష్మిప్రసాద్, బృందావనపురం కార్యదర్శి,
12. జి. ఉపేందర్, చెన్నాయిపాలెం కార్యదర్శి,
13. జి. అశోక్, దొంకతండ కార్యదర్శి,
14. రాధిక, దుగ్గేపల్లి కార్యదర్శి,
15. యం. నవీన్ కుమార్, కామారెడ్డిగూడెం కార్యదర్శి,
16. యం. జాన్సీ కంపసాగర్ కార్యదర్శి,
17. ఆర్. కోటీలింగం, కంపాలపల్లి కార్యదర్శి ,
18. యం. శ్యాంసుందర్‌రెడ్డి, కాపువారిగూడెం కార్యదర్శి,
19. పి. మధన్‌మోహన్, కొణతాలపల్లి కార్యదర్శి,
20. వి.ఆదివెంకటరమణ, కుంకుడుచెట్టుతండ కార్యదర్శి,
21. జి. విజయకుమారి, లచ్చతండ కార్యదర్శి,
22. ఎన్. నాగరాజు, లోక్యతండ కార్యదర్శి,
23. యం. అరుణ, మర్రిగూడెం కార్యదర్శి
24. ఎస్‌కె. రజియాసుల్తానా, మటూర్ కార్యదర్శి,
25. ఎ. శ్రీనివాస్, నీలాయిగూడెం కార్యదర్శి
26. కె. స్వాతి, పలుగుతండ కార్యదర్శి,
27. ఎ. పేరందాములు, రగడప కార్యదర్శి,
28. ఎండి. అజ్మత్, రాజేంద్రనగర్ కార్యదర్శి,
29. ఎస్. శ్రీనివాస్, రూప్లాతండ కార్యదర్శి,
30. సిహెచ్. వసుంధర సత్యంపాడ్‌తండ కార్యదర్శి
31. వి. శివ, సత్యనారాయణపురం కార్యదర్శి,
32. ఎ. జ్యోతి, వస్త్రంతండ కార్యదర్శి,



ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే అయుధంగా నిజాలు నిర్భయంగా రాస్తూ 22 సంవత్సరాలు పూర్తి చేసుకొని 23 సంవత్సరంలోకి ఆంధ్రజ్యోతి దినపత్రిక అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు
దేవరకొండ, నేరేడుగొమ్ము, చందంపేట మండలాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
కొండ్ర సుజిత్, కొండ్ర మహేష్‌కుమార్
సితార రెస్టారెంట్‌లు
దేవరకొండ, కొండమల్లేపల్లి
కొండ్ర శ్రీశైలం యాదవ్ - కొండ్ర మల్లేశ్వరి
తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్
దేవరకొండ 20వ వార్డు కౌన్సిలర్


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీలక్ష్మి జ్యువెయలర్స్
వెంకటేశ్వరనగర్(మాల్) సాగర్-రోడ్,
చింతపల్లి మండలం, జిల్లా: నల్లగొండ.
మా వద్ద బంగారు, వెండి ఆభరణములు ఆర్డర్‌పై గ్యారంటీగా తయారు చేసి ఇవ్వబడును 91.6 కెడీఎం హాల్ మార్క్ తయారీ మా ప్రత్యేకత
వింజమూరి రాజశేఖరాచారి, జగన్ చారి
9441091056, 99632115947


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే అయుధంగా నిజాలు నిర్భయంగా రాస్తూ 22 సంవత్సరాలు పూర్తి చేసుకొని 23 సంవత్సరంలోకి ఆంధ్రజ్యోతి దినపత్రిక అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు
దేవరకొండ మున్సిపాలిటీతోపాటు నియోజకవర్గ ప్రజలకు దీపావళి
శుభాకాంక్షలు
ఆలంపల్లి నర్సింహా
దేవరకొండ మున్సిపల్ చైర్మన్



అక్షరమే ఆయుధంగా నిరంతరం ప్రజల పక్షాన కృషిచేస్తున్న ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగార్జున సాగర్
నియోజకవర్గ
ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
happy diwali


చల్లా అంజిరెడ్డి
వీర్లపాలెం మాజీ సర్పంచ్
దామరచర్ల
మండల ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తిరుమలగిరి (సాగర్) మండల ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు
దీపావళి పండుగల శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే అయుధంగా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సిబ్బందికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మునుకుంట్ల శేఖర్‌గౌడ్
మాజీ ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు, పోలేపల్లిరాంనగర్, మండలం చింతపల్లి, జిల్లా నల్లగొండ.
సెల్ : 8297026339.


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తిరుమలగిరి (సాగర్) మండల, గ్రామ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు
ఆవుల నాసర్‌రెడ్డి
PACS డైరెక్టర్
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,
తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రం
సామాజిక సేవే ధ్యేయంగా ...అభాగ్యులకు, పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ నా పయనాన్ని కొనసాగిస్తా....భవిష్యత్తులో తిరుమలగిరి గ్రామ ప్రజల ఆశీర్వాదం, అండదండలతో గ్రామాభివృద్ధే ధ్యేయంగా నేను గ్రామ ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. సదా మీ అభిమానాన్ని కోరుకుంటూ
..........మీ ఆవుల నాసర్‌రెడ్డి (తిరుమలగిరి గ్రామం)
-ః గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలు ః-
★ కరోనా ఆపత్‌కాలంలో వలసకూలీలకు నిత్యావసరాల పంపిణీ.
★ హమాలీలు, క్రీడాకారులు, వాయిద్యకారులకు దుస్తుల పంపిణీ.
★ గ్రామంలో ఆపదలో ఉన్న అభాగ్యులు, వృద్ధులకు ఆర్థిక సహాయం.
★ ఉమ్మడి రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీల నిర్వహణ.
★ శ్రీరామనవమి, వినాయకచవితి, ఇతర ఉత్సవాలకు తోడ్పాటు.
★ క్రీడాకారులకోసం సమ్మర్ క్యాంపుకు, క్రీడా వస్తువుల పంపిణీకి ప్రోత్సాహం.


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డిండి మండల ప్రజలకు
దీపావళి పండుగ శుభాకాంక్షలు
రాజినేని వెంకటేశ్వరరావు
బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు
మాధవరం శ్రీనివాసరావు
పీఏసీఎస్ చైర్మన్ డిండి
పానుగోటి రవీందర్‌రావు
మాజీ సర్పంచ్ సింగరాజుపల్లి
పానుగోటి బాబురావు
సింగరాజుపల్లి
పానుగోటి శశాంక్‌రావు
సింగరాజుపల్లి
ఎలిమినేటి ప్రశాంత్
సింగరాజుపల్లి
శ్రీ రమావత్ రవీంద్రకుమార్ గారు
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,
మాజీ శాసనసభ్యులు,
దేవరకొండ
తండు కవిత చంద్రయ్య
మాజీ సర్పంచ్ బొగ్గులదొన
కామేపల్లి భాస్కర్
మాజీ సర్పంచ్ బొల్లనపల్లి
పేట అంజయ్య
బొల్లనపల్లి
పానుగోటి శ్రావణ్‌రావు
సింగరాజుపల్లి
నక్క జంగయ్య
సింగరాజుపల్లి
జందుక రామకృష్ణ
బీఆర్ఎస్ సింగరాజుపల్లి గ్రామశాఖ అధ్యక్షులు
సోమిడి రమేష్
సింగరాజుపల్లి
సరియానాయక్
దేవత్‌పల్లి తండా మాజీ ఎంపీటీసీ